క్లుప్తంగా

డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయండి



బోధన్‌టౌన్(బోధన్): తమకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని డివిజన్ అండ్ పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్, వైర్‌మెన్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం బోధన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే షకీల్‌కు వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధులు గంగారాంసింగ్, నిమ్మ శ్రీనివాస్, మతిన్ తదితరులు ఉన్నారు.

నవీపేట్ మండల కేంద్రంలో..

నవీపేట్ మండల కేంద్రంలో కొన్నేళ్లుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, వారికి ఇళ్ల స్థలం కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు శంకర్‌గౌడ్ కోరారు. శనివారం నిరుపేదలతో సీపీఎం పార్టీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలి

బోధన్‌టౌన్(బోధన్): సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు పెంచి, పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను మంజూరు చేయాలని ఏఐఎస్‌బీ డివిజన్ నాయకులు రాజన్న డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. హాస్టల్స్‌లో వార్డెన్, టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సతీష్, శ్రీను, గంగాప్రసాద్, మహేష్‌లు ఉన్నారు.

బహుమతుల అందజేత



నవీపేట: మండలంలోని అభంగపట్నం గ్రామంలో బీడీ కార్మికులకు శనివారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, కుర్చీల ఆటలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నందిపేట్(ఆర్మూర్): వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐపీకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం నంది పేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ అనిల్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. సంఘ సభ్యులు మాట్లా డుతూ.. సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం చేసి అమలు చేయాలన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్ర త్యేక లేబర్ డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేయాలన్నా రు. ఇళ్లస్థలాలు, డబుల్ బెడ్‌రూంలు అందజేయాలన్నారు. నాయకులు గంగాధర్, రాజలింగం, దేవ య్య, సాయరెడ్డి, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు సరికాదు



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ ఎమ్మెల్యే షకీల్‌పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవిందర్ యాదవ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన సమావేశం నిర్వహించి, మాట్లాడారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు రైస్‌మిల్స్‌కు వచ్చి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశారని, నివేదికను కలెక్టర్‌కు అందజేశారన్నారు. ఆరోపణలు చేసేవారు జిల్లా అధికారికి రాతపూర్వకంగా తెలియజేస్తే, సమాధానం చెబుతారని వెల్లడించారు. కౌన్సిలర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో శనివారం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. సర్పంచ్ ఏనుగు శ్వేత, నాయకులు గంగారెడ్డి, నల్లరమేశ్, గుడాల గంగాధర్, గంగారెడ్డి, లింబారెడ్డి, గొల్లభూమన్న, భైరి రవి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాఘ అమావాస్య పూజలు

- జానకంపేట అష్టముఖి కోనేరు, కందకుర్తి పుష్కరక్షేత్రంలో భక్తుల పుణ్యస్నానాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు



జానకంపేట అష్టముఖి కోనేరులో స్నానానికి తరలివచ్చిన భక్తులు

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట గ్రామ సమీపంలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం మాఘఅమావాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ఆలయానికి భారీగా తరలివచ్చి, అష్టముఖి కోనేటిలో స్నానమాచరించారు. అనంతరం కోనేరు చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని, మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ కిరణ్‌కుమార్, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ శ్రీనివాసరాజు లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈవో వేణు, ఆలయ కమిటీ చైర్మన్ పురం సాయిలు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు.



ప్రదక్షిణలు నిర్వహిస్తున్న భక్తులు



కందకుర్తిలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రెంజల్ మండలంలో..

రెంజల్(బోధన్): మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ పుష్కరక్షేత్రంలో శనివారం మాఘ అమావాస్య సందర్భంగా భక్తులు పుణ్య స్నానాలను ఆచరించారు. నదిలోని పురాతన శివాలయం నీట మునగడంతో ఒడ్డున గల పుష్కరరాజ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన శనీశ్వరాలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఆశ్రమ పీఠాధిపతి అయోధ్య త్యాగి సీతారాం మహారాజ్ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయించారు.

- **దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవాలు**



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని మల్లారం గ్రామంలోగల దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆల య కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

- **అల్లమా ప్రభు ఆలయంలో..**



రుద్రూర్: చందూర్ శివారులోని అల్లమా ప్రభు ఆలయంలో శనివారం ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం జాతర, కుస్తీ పోటీలు నిర్వహిస్తామని ఆలయ కమిటి సభ్యులు వెల్లడించారు.

ఆధ్యాత్మికం

- **ఏకచక్రేశ్వర స్వామి ఆలయంలో..**



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ఏకచక్రేశ్వ స్వామి ఆలయంలో శనివారం స్వామివారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

- **శ్రీకృష్ణుడికి పుష్పాభిషేకం**



బాల్కొండ: మండల కేంద్రంలోని కృష్ణమందిరంలో శనివారం ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడికి పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి సంకీర్తనలు పాడారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగాణంలో అన్నదానం నిర్వహించారు.

- **చిలుకల చిన్నమ్మ జాతర**



బాల్కొండ: మండలంలోని శ్రీరాంపూర్‌లో శనివారం చిలుకల చిన్నమ్మ ఆలయ జాతర నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆలయంలో పూజలు నిర్వహించారు. గోదావరి నుంచి జలాన్ని తీసుకువచ్చి అమ్మవారికి డప్పు వాయిద్యాలతో ఎదుర్కొళ్లు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద బోనాలను సమర్పించారు. ఆలయంలో రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మాక్లూర్: మండలంలోని మాదాపూర్‌లో శనివారం చిలుకల చిన్నమ్మ జాతర ఘనంగా జరిగింది. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ కొట్టాల లక్ష్మీ లింగారావు పాల్గొని జాతరను ప్రారంభించారు.

- **అయ్యలగుట్ట జాతర**

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామంలో శనివారం రాజరాజేశ్వరస్వామి అయ్యలగుట్ట జాతర నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక హోమం నిర్వహించారు. స్వామివారి పతాకాన్ని ఊరేగింపు నిర్వహించి, ఆలయం శిఖరంపై ఏర్పాటు చేశారు.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



పల్లె దవాఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే షకీల్

బోధన్‌రూరల్(బోధన్): అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అమేర్ అన్నారు. మండలంలోని కొప్పర్గ గ్రామంలో శనివారం ఆయన రూ.20లక్షల నిధులతో నిర్మిస్తున్న పల్లె దవాఖానాకు శంకుస్థాపన, భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి పల్లెల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఎంపీపీ బుద్దె సావిత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు త్వరలో టెండర్



రోడ్డు సర్వే నిర్వహిస్తున్న అధికారులు

రుద్రూర్: చందూర్ మండల కేంద్రం నుంచి జలాల్‌పూర్ వరకు నిర్మించే డబుల్ రోడ్డుకు త్వరలో టెండర్ ప్రకటన వెలుబడుతుందని ఆర్‌అండ్‌బీ ఏఈ జియాన్ అన్నారు. మండలంలోని లక్ష్మాపూర్ శివారులో రోడ్డును శనివారం ఆయన ఫారెస్ట్ సెక్షన్ అధికారి శేషాద్రితో కలిసి పరిశీలించారు. లక్ష్మాపూర్ సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి రూ.14కోట్ల 20లక్షలు మంజూరు చేశారన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



కమ్మర్‌పల్లిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

కమ్మర్‌పల్లి/ఆర్మూర్/కోటగిరి/నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అలాగే నందిపేటలోని నవోదయ పాఠశాలలో, కోటగిరిలో, ఆర్మూర్‌లోని శ్రీభాషిత పాఠశాలలో పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఉత్తమ చిత్రాలకు బహుమతులు ప్రదానం చేశారు. బాల్య వివాహాలు, బాలల హక్కులు గురించి అవగాహన కల్పించారు.

పీహెచ్‌సీకి మరమ్మతులెప్పుడో..?



పోచంపాడ్ పీహెచ్‌సీ లోపల కుంగిన బండలు



ఆస్పత్రి భవన గోడకు పగుళ్లు

- ప్రమాదకరంగా పోచంపాడ్ ఆరోగ్య కేంద్రం
- పట్టించుకోని అధికారులు

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పగుళ్లు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. పీహెచ్‌సీ భవన మరమ్మతులకు నిధులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. కానీ ఇప్పటికి పనులు ప్రారంభం కాలేదు. దీంతో సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

2015లో ప్రారంభం..

పోచంపాడ్ పీహెచ్‌సీ భవన నిర్మాణానికి 2013లో రూ.68.5 లక్షల నిధులను మంజూరు చేశారు. పనులు నత్తనడకన కొనసాగి 2015లో పూర్తయ్యాయి. 2015లో నూతన భవనాన్ని ప్రారంభించారు. గడిచిన ఏడేళ్లలోనే భవనం కూలిపోయే పరిస్థితికి చేరుకుంది. గోడలు ఎప్పుడు కూలిపోతయో తెలియని వింత పరిస్థితి ఉంది. అడుగున ఫ్లోరింగ్ బండలు పూర్తిగా కుంగిపోయి పెద్ద గుంత ఏర్పడింది. పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండ చేపట్టడంతోనే ప్రస్తుతం ఈ పరిస్థితి వచ్చిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి భవన ప్రారంభ సమయంలోనే పెద్ద పెద్ద పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ కాంట్రాక్టర్ పైపైన మెరుగులు దిద్ది వైద్యశాఖకు అప్పగించారు. ప్రతిరోజు 70నుంచి 100మంది వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి వస్తుంటారు. కానీ భవన పరిస్థితిని చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవన మరమ్మతులకు నిధులు వచ్చాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని వైద్యులు ఆశించారు. కానీ ఇప్పటి వరకు పనులు ప్రాంభం కాలేదు. అసలు ఎప్పుడు ప్రారంభిస్తారో కూడ వైద్యులకే తెలియని పరిస్థితి ఉంది. ప్రమాదాలు జరగకముందే భవనానికి మరమ్మత్తులు ప్రారంభించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

టెక్నో పార్కు కోసం స్థలాన్ని కేటాయించాలి



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

బోధన్‌టౌన్(బోధన్) : పట్టణంలో విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం విశ్వకర్మ టెక్నో పార్కు కోసం 2ఎకరాల స్థలాన్ని కేటాయించాలని విశ్వబ్రాహ్మణ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్ల సతీష్ చారీ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో శనివారం వారు బోధన్ ఎమ్మెల్యే షకీల్‌కు, ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేద విశ్వబ్రాహ్మణులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. సంఘ ప్రతినిధులు గణేష్, బాలయ్య, రామాకృష్ణ, రమణ మోహన్, శంకర్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కోటగిరి: జిల్లాలోని బోర్గాం జెడ్పీ హైస్కూల్‌లో ఈ నెల 20న నిర్వహించిన జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాలో నలుగురు టీచర్లు అద్భుత ప్ర దర్శన కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పీఆర్టీయూ ప్రతినిధులు శనివారం పేర్కొన్నా రు. వారిలో కోటగిరి మండల టీచర్లు రేణుక (తెలుగు - యూపీఎస్, హంగర్గా), సువర్ణ (ఇంగ్లీష్- యూపీఎస్ కొత్తపల్లి), అల్తాఫ్ ఉ ద్దీన్ పర్వేజ్(ఉర్దూ-హంగర్గా ఫారం జెడ్పీ హైస్కూల్), నఫీజ్ సుల్తానా (పోతంగల్ ఉర్దూ మీడియం పీఎస్) ఉన్నారని వెల్లడించారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, డీఈవో దుర్గా ప్రసాద్, పీఆర్టీయూ నాయకులు అభినందించారని, మండల ప్రతినిధులు పేర్కొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

సిరికొండ: మండలంలోని సర్పంచ్ తండాలో శనివారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సర్య నాయక్ ప్రారంభించారు. శిబిరంలో 143 మందికి కంటి పరీక్షలు జరిపారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, మెడికల్ ఆఫీసర్ అరవింద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల కోసమే ఎమ్మెల్యేను కలిశాం



ఆర్మూర్: ఆర్మూర్ పట్టణ అభివృద్ధి నిధుల కోసమే హైదరాబాద్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని కలిశామని మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్‌మున్ను, కౌన్సిలర్లు పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెడుతున్నామన్నా పత్రికల్లో వచ్చిన కథనాలు అవాస్తవమన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లంతా కలిసికట్టుగానే ఉన్నామన్నారు. కౌన్సిలర్లు గంగామోహన్ చక్రు, ఆకుల రాము, రంగన్న, రవిగౌడ్, మురళీధర్ రెడ్డి, వనం శేఖర్, శాలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌ను జిల్లాగా ప్రకటించాలి



బోధన్‌టౌన్(బోధన్): అన్ని విధాలుగా అర్హత ఉన్న బోధన్‌ను జిల్లాగా ప్రటించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బోధన్‌ను జిల్లాగా ప్రటించాలని బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శనివారం 34వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో బీజేపీ నాయకులు అడ్లూరి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాసిని వినోద్, బీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ధర్మపురి, నాయకులు మిర్జాపురం అరవింద్ తదితరులు పాల్గొన్నారు. దీక్షలను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగారెడ్డి, న్యాయవాది అర్జున్ రాండర్ సందర్శించి సంఘీభావం తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ



వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామంలో శనివారం నిజామాబాద్ హెడ్ పోస్టాఫీసు పోస్టు పేమెంట్ అధికారి యవన్ శ్రీకాంత్ తపాల బీమా కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తక్కువ ప్రీమియంతో కల్పిస్తున్న తపాలా బీమా పథకాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. పలువురికి బీమా చేయించారు. పోస్టుమాస్టర్ గంగాధర్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలపై చర్చ



ఆర్మూర్‌టౌన్: రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను అన్ని రాష్ట్రల్లో ప్రవేశపెట్టేవిధంగా విస్తృత చర్చ జరిపి కార్యచరణ సిద్ధం చేసుకోవాలని నిర్ణయించినట్లు దక్షిణ భారతదేశ రైతుల సంఘాల అధ్యక్షుడు కొటపాటి నర్సింహానాయుడు పేర్కొన్నారు. కేరళ రాష్ట్రం కన్నూరు జిల్లాలోని చెరుపూజా పట్టణంలో శనివారం దక్షిణ భారతదేశ రైతు సంఘాల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరిలో 19న చెన్నైలో మరోకసారి కలిసి కార్యచరణ సిద్ధం చేసుకోవాలని నిర్ణయించారన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ స్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ రూపొందించారు. సమావేశానికి సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు బీకేయూ అధికార ప్రతినిధి రాకేష్ తికాయత్, ఖమ్మం జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు, నల్లమల వెంకటేశ్వరరావు, తమిళనాడు ఏఎస్ బాబు, వీకేఎస్‌కే సెంథిల్‌కుమార్ ఈషాన్, కర్ణాటక రైతురాజ్య అధ్యక్షుడు స్వామినాథ్ పాల్గొన్నారు.

లెనిన్‌కు ఘన నివాళి

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో లెనిన్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. జిల్లా అధ్యక్షుడు యేశాల గంగాధర్, సహాయ కార్యదర్శి నీరడి గంగామణి, తదితరులు ఉన్నారు.

అలరించిన ఫ్రెషర్స్‌పార్టీ

ఆర్మూర్‌టౌన్: మండలంలోని చేపూర్‌లోని క్షత్రీయ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులు శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘురాజ్ పాల్గొని, మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్ వద్ద గల మహాత్మ జ్యోతిబాపులే బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న మహిళ పీఈటీ ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సంజీవ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీపీఈడీ పూర్తిచేసిన మహిళలు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లతో ఈనెల 23 నుంచి 25లోపు పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సంక్షిప్తం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మాక్లూర్: మండలంలోని వల్లభాపూర్, కొత్తపల్లి గ్రామాలలో శనివారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. సర్పంచులు శిలారి మంజుల సుధాకర్, వేములపల్లి సుబ్బారావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పీఎంజెజెవై చెక్కులు..

బాల్కొండ: మండలంలో పలువురు లబ్ధిదారులకు పీఎంజెజెవై బీమా చెక్కులను శనివారం పీఏసీఎస్ చైర్మన్ సురాజ్ రెడ్డి, ఉప సర్పంచ్ కిషన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని వెల్మల్ గ్రామంలో కురుమ ముత్యం అనే బాధిత కుటుంబానికి శనివారం ఆర్మూర్ నియోజకవర్గ కురుమ సంఘం నాయకులు రూ.42వేల ఆర్థిక సహాయం అందజేశారు. సంఘం నాయకులు దేవన్న, అశోక్, సురేష్, ఎంపీటీసీ లింగంపాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌కు 14 అవార్డులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం క్లబ్‌కు 14 అవార్డులు వచ్చినట్లు అధ్యక్షుడు చెన్నరవి శనివారం తెలిపారు. నిర్మల్ జిల్లాలో శుక్రవారం జరిగిన రీజినల్ మీట్ కార్యక్రమంలో చైర్మన్ లయన్ పిడుగు గంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. వివిధ రంగాల్లో లయన్స్ క్లబ్ నవనాథపురంనకు అవార్డులు అందజేశారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో మాజీ సర్పంచ్ చిలుక కిష్టయ్య స్మారకార్థం నిర్వహించిన ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. చౌలమద్ది జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు రూ. 20 వేల నగదు బహుమతితో పాటు, ట్రోఫీ, రన్నర్ జట్టుకు రూ. 10 వేలు నగదును నిర్వాహకులు అందజేశారు.

నిధులు మంజూరు..

బోధన్ రూరల్ (బోధన్): బోధన్ మార్కెట్ కమిటీ అభివృద్ధి పనుల కోసం వ్యవసాయ శాఖ నుంచి రూ. 37 లక్షలు మంజూరైనట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ వీఆర్ దేశాయి శనివారం తెలిపారు. ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ కృషితో నిధులు మంజూరు కావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

కమ్మర్‌పల్లి: కేరళ రాష్ట్రంలో ఈనెల 26న జరిగే సౌత్ ఇండియా లెవెల్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన చౌట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ప్రయాణ ఖర్చుల నిమిత్తం పలువురు దాతలు సుమారు రూ.తొమ్మిదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఎస్ఎంసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు ఘన స్వాగతం



వర్ని: జుక్కల్‌లోని మఠాధిపతి గోవింద్ మహారాజ్ సారంగపూర్ వరకు చేపట్టిన పాదయాత్ర శనివారం వర్ని చేరుకుంది. ఈసందర్భంఆ ప్రజలు మేలు తాళాలతో కోలాటాలతో స్వామీజీకి ఘన స్వాగతం పలికారు. మోస్రా రామాలయంలో నేడు రాత్రి బస చేసి, భజనలు కీర్తనలు నిర్వహించనున్నట్లు భక్తులు తెలిపారు.